క్లుప్తంగా

పనులు పూర్తి చేయించాలి

వలిగొండ : ఇందిరమ్మ ఇళ్ల పనులు త్వరగా పూర్తి చేయించాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశించారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో భీమా నాయక్, నూతి రమేష్, పాశం సత్తిరెడ్డి, ఎంపీడీఓ జలంధర్ రెడ్డి, తహసీల్దార్ దశరథ, డిప్యూటీ తహశీల్దార్ పల్లవి, ఏపీఓ కేదారీశ్వర్ పాల్గొన్నారు.

గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

భువనగిరిటౌన్ : గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు ఎండీ అవైస్ ఉర్ రెహమాన్ చిస్తి అన్నారు. బుధవారం జిల్లా గ్రంథాలయ సంస్థ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. గ్రంథాలయ శాఖ కేటాయించిన 2025–26 బడ్జెట్‌ను ఆమోదించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సుధీర్, పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నరసింహ ఆశయసాధనకు కృషి చేయాలి

సంస్థాన్ నారాయణపురం: సీపీఐ నాయకుడు కప్పల నరసింహ ఆశయసాధనకు కృషి చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, సీపీఐ జాతీయ సమితి సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డిలు అన్నారు. బుధవారం మండలంలోని జనగాం గ్రామంలో నిర్వహించిన నరసింహ దశదిన కర్మలో వారు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నకర్‌రావు, నాయకులు బచ్చనగోని గాలయ్య, అంజాచారీ, పల్లె నర్సింహ, రెహమాన్, సంజీవ, జంగయ్య పాల్గొన్నారు.

గంజాయిని నిర్మూలించాలి

వలిగొండ : డ్రగ్స్, గంజాయిని నిర్మూలించాలి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద ఏ ఐ వైఎఫ్ ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మలించాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మారోజు నర్సింహా చారి, సుద్దాల సాయికుమార్, గుండెగాని నాగరాజు, సాయి, రేవంత్, పోలేపాక యాదయ్య, సాల్వాద్రి రవీందర్, బోడిగా సుదర్శన్, అర్జున్ పాల్గొన్నారు.

పుస్తకాలు అందజేత

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు బుధవారం గో విజ్ఞాన పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గోరక్షా ప్రముఖ్ బల్ల దుర్వాసుల, రుద్ర పాండురంగ శాస్త్రి, కటకం తుకారాం, దోర్నాల సతీష్, బడుగు మహేశ్ పాల్గొన్నారు.

యూరియా పంపిణీ

భువనగిరి : మండలంలోని అనాజీపురం గ్రామ పరిధిలో గల రైతు వేదికలో చేపట్టిన యూరియా పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖబాబురావు ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్‌సోముల పరమేశ్వర్‌రెడ్డి,వ్యవసాయాధికారి రమణారెడ్డి, వెంకటేశ్వరావు, ఏఓ పావని, ఏఈవోలు, సిబ్బంది పాల్గొన్నారు.

సత్యనారాయణ రెడ్డికి నివాళి

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురం గ్రామంలో బుధవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ స్టేట్ డైరెక్టర్ చింతల సత్యనారాయణరెడ్డి జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గుర్రం లక్ష్మీనర్సింహ రెడ్డి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా డైరెక్టర్ కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి సతీమణి చింతల అరుణ, మాజీ సర్పంచ్ చాతరాశి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

అనాజీపురం మాజీ సర్పంచ్ తిరుపతి రెడ్డి మృతి


తిరుపతిరెడ్డి (ఫైల్)

మోత్కూరు: మోత్కూరు మండలం అనాజీపు రం మాజీ సర్పంచ్ గోరుపల్లి తిరుపతిరెడ్డి (84) అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. మాజీ పోలీస్ పటేల్‌గా తిరుపతిరెడ్డి పని చేశారు. ఆయన మృతి పట్ల పలువురు నాయకులు సంతాపం తెలిపారు.

లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలి

చౌటుప్పల్ : ఈ నెల 13న నిర్వహించనున్న లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలని చౌటుప్పల్ జూనియర్ సివిల్‌జడ్జి కోర్టు జడ్జి మహతీవైష్ణవి అన్నారు. బుధవారం కోర్టు ఆవరణలో న్యాయవాదులు, పోలీసులతో నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. సమావేశంలో న్యాయవాదులు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

మోటకొండూర్ :ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎగ్గిడి కృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక విలేకరులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దళిత వాడల్లో పల్లె నిద్ర చేస్తున్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య టైర్ల కంపెనీతో నాశనం అవుతున్న కాటేపల్లి గ్రామంలో నిద్రించాలన్నారు. ఈ సమావేశంలో టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ భూమండ్ల యాదయ్య, బురాన్, దడిగె మధు, కాదూరి ఎలేందర్, బొట్ల ప్రశాంత్, కొంపెల్లి నరసింహ, సిద్దులు పాల్గొన్నారు.

సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

- ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట రూరల్: సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. యాదగిరిగుట్ట మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో బుధవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీఈవో సత్యనారాయణ, ఎంపీడీవో నవీన్‌కుమార్, ఎంఈవో శరత్‌యామిని, మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్, మారుతీ రావు, పాల్గొన్నారు.


యాదగిరిగుట్ట రూరల్: సన్మానం పొందిన ఉత్తమ ఉపాధ్యాయులతో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య


వలిగొండ : ఉత్తమ ఉపాధ్యాయురాలికి మెమెంటో, ప్రశంస పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలి : ఎమ్మెల్యే అనిల్‌కుమార్ రెడ్డి

వలిగొండ : విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయా ఎమ్మెల్యే అనిల్‌కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జలంధర్ రెడ్డి, ఎంఈఓ భాస్కర్, మాజీ ఎంపీపీ రమేష్ పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

ఆలేరురూరల్ : మండలానికి చెందిన పలువురు ఉపాధ్యాయులను బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఎర్ర లక్ష్మి, ఎంపీడీఓ సత్యాంజనేప్రసాద్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్, వెంకటయ్య, ఉపాధ్యాయ సంఘాల నాయకులు గడసంతల మధుసుదన్, జోసఫ్, వెంకటేష్, స్వామి, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, ఉపాధ్యాయులు రాధిక, చైతన్య, తిరుపతి, శ్రీనివాస్, భాషా పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం గురు పూజోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పి.శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ అంజన్‌రెడ్డి, మండల విద్యాధికారి పి.ప్రభాకర్, సూపరింటెండెంట్ సత్యనారాయణరెడ్డి, ఇటికాల మణిపాల్‌రెడ్డి, రెగెట్టి రాజిరెడ్డి, నాగేందర్ రెడ్డి, శ్రీధర్, లక్ష్మారెడ్డి, కృష్ణయ్య పాల్గొన్నారు.

మోత్కూరు : జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న మండలంలోని వస్తాకొండూర్ గ్రామ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జంపాల రాజును బుధవారం ఎంఈవో మన్నె అగ్గిరాములు సన్మానించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ, సీఆర్‌పీ లింగయ్య, ఉపాధ్యాయులు సుధాకర్, వీరేశం, బాలరాజు, సీఆర్‌పీ లింగయ్య, నరేష్ పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేస్తేనే గుర్తింపు

రామన్నపేట : ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు అంకితభావంతో పని చేస్తేనే తగిన గుర్తింపు, గౌరవం లభిస్తుందని రామన్నపేట డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాహత్‌ఖానం అన్నారు. రాష్ట్ర స్థాయి ఉత్తమ అధ్యాపక అవార్డు పొందిన కళాశాలకు చెందిన భౌతికశాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ జె.చినబాబును బుధవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ పి.వెంకటేశ్వర్‌రావు, క్లబ్ సెక్రటరీ చెనగోని వెంకట్‌గౌడ్, పాలనాధికారి కరుణాకర్ అధ్యాపకులు కృష్ణకౌండిన్య, సునీత, కిషన్, బ్రహ్మం, రవీందర్‌రావు, పాలొన్నారు.

మునిపంపుల గ్రామంలో..

మండలంలోని మునిపంపుల గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. వందేమాతరం ఫౌండేషన్, సేవాభారతి యూత్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు డి.స్వామి, మాజీ ఎంపీటీసీ గాదె పారిజాత, సేవాభారతి వ్యవస్థాపకుడు మన్నె పద్మారెడ్డి, ఉపాధ్యాయులు తిరుమల్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, వసంత, మనోహర్, మంజుల త్రివేణిప్రసాద్, మంజుల, సరోజ, హరికిషన్, పారిజాత, రాకేష్, అమరయ్య, గణేష్, సలీం పాల్గొన్నారు.

తుర్కపల్లి: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్న శ్రీనివాస్‌ను సన్మానించారు. కార్యక్రమంలో ప్రదానోపాధ్యాయుడు రాపెల్లి శ్రీనివాస్, సాయిరాం,దేసా శ్రీనివాస్ చారి, పెద్ది భిక్షమయ్య, సతీష్‌కుమార్, జ్యోతి, విశ్వేశ్వర్ రావు, శ్రీరాంభట్ల మాదిరి, అంబాజి, వెంకటలక్ష్మి, గోవింద్, భాస్కర్, షాదుల్లా పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి : కలెక్టర్


సాంబార్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్

భువనగిరి: విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన భోజనం అందజేయాలని కలెక్టర్ హనుమంతరావు సూచించారు. బుధవారం భువనగిరి మండలం అనంతారం పరిధిలో గల పూలే గురుకుల పాఠశాలను బుధవారం తనిఖీ చేశారు. వంటలు, వంట సామగ్రిని పరిశీలించారు. కూరగాయలు తక్కువగా ఉండటంతో కాంట్రాక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి కారణాలు తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఏఈలను ఆదేశించారు.

ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీ

ఆలేరు: ఆలేరు పట్టణంలోని మార్ట్ 9 సూపర్‌మార్కెట్‌లో బుధవారం ఫుడ్ సేఫ్టీ అధికారులు సుమన్ కళ్యాణ్, స్వాతిలు తనిఖీ నిర్వహించారు. సూపర్ మార్కెట్‌కు లైసెన్స్ లేకపోవడంతోపాటు పలు ప్యాకింగ్ వస్తువులపై తయారీ తేదీ లేదని గుర్తించి వస్తువులను సీజ్ చేశారు. కాలం చెల్లిన పలు వస్తువులు, ఆహారపదార్థాలను ధ్వంసం చేశారు. దుకాణ నిర్వాహకులకు నోటీసు జారీ చేసినట్టు అధికారులు తెలిపారు.

అప్పుల రాష్ట్రంగా మిగిల్చారు : ప్రభుత్వ విప్

మోటకొండూర్: గత ప్రభుత్వం తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మిగిల్చారిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య విమర్శించారు. బుధవారం మోటకొండూరు మండలం వర్టూర్‌లో మార్నింగ్ వాక్ నిర్వహించి ప్రజలతో మాట్లాడారు. ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మిగిల్చారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రజాప్రభుత్వంలో పేదలకు పెద్ద పీఠవేస్తూ ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నామని చెప్పారు. దళిత వాడలో పల్లెనిద్ర ద్వారా గ్రామంలోని సమస్యలను తెలుకున్నానని, వాటి పరిష్కారానికి అన్ని రకాలుగా కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా దళిత వాడలో 25 ఇందిరమ్మ ఇళ్లకు మంజూరీ పత్రాలు అందించి భూమి పూజతో పని ప్రారంభించారు. అనంతరం యెల్లంల ఫౌండేషన్ చైర్మెన్ యెల్లంల సంజీవరెడ్డి ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన మంచి నీటి ప్లాంట్‌ను ఆయనతో కలిసి ప్రారంభించారు. వర్టూర్ గ్రామపంచాయతీ వద్ద చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని నివాళ్లు అర్పించారు. అదేవిధంగా వర్టూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు పల్లె మహేందర్, కుమ్మరి ఎల్లయ్య, ఆడెపు భిక్షపతితో పలువురు పార్టీలో చేరగా వారికి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, డీసీసీబి అండెం సంజీవరెడ్డి, నీలం పద్మ, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య, యెల్లంల సంజీవరెడ్డి, డీఆర్‌డీఏ పీడీ నాగిరెడ్డి, హౌసింగ్ పీడీ విజయ్‌సింగ్, డీఈ శ్రీరాములు, మిషన్ భగీరథ డీఈ పద్మావతి, గ్రిడ్ డీఈ అరుణ, డీఈఓ సత్యనారాయణ, ఈరసరపు యాదగిరిగౌడ్, గంగాపురం మల్లేష్, పచ్చిమట్ల మదార్‌గౌడ్, నెమ్మాణి సుబ్రమణ్యం, మోర శ్రీనివాస్ రెడ్డి, నెమ్మాణి స్వప్న, కొంతం మోహన్‌రెడ్డి, భూమండ్ల శ్రీనివాస్, తండ రంగయ్య, బాల్ద రామకృష్ణ, వంగాల మల్లేష్, గట్టికొప్పుల మచ్చేందర్, నవీన్, ఆడెపు లక్ష్మణ్, జల్దార్ రాజు ఉన్నారు.


ఇందిరమ్మ ఇంటి పనులను ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం

రాజాపేట : అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మండలంలోని బూర్గుపల్లి గ్రామంలో సుంకరి అనసూయ గోపాల్ నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని బుధవారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ అనిత, ఎంపీడీఓ నాగవేణి, మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్, నాయకులు పెంటయ్య గౌడ్, ఇంజ నరేష్, నీటరి బాలనర్సయ్య, రమేష్ పాల్గొన్నారు.

తాటి ఉత్పత్తుల కేంద్రాన్ని ప్రారంభించాలి

భువనగిరి : తాటి ఉత్పత్తుల కేంద్రాన్ని ప్రారంభించాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోలగాని జయరాములు అన్నారు. బుధవారం పట్టణంలోని వైస్సార్ గార్డెన్‌లో జరిగిన కల్లుగీత కార్మిక సంఘం భువనగిరి మండల మహాసభ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.8కోట్లు కేటాయించి తాటి ఉత్పత్తుల కేంద్రాన్ని నిర్మించి యంత్రాలను సైతం ఏర్పాటు చేసిందన్నారు. చిన్నచిన్న పనులను పూర్తి చేసి ప్రారంభించాల్సిన కేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్న ఇప్పటి వరకు ఎలాంటి పనులు చేపట్టలేదన్నారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు పాండాల మైసయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంఘం రాష్ట్ర సలహాదారు మాటూరి బాలరాజు, బూడిద గోపి, వెంకటేష్, మట్టబాలరాజు, అశోక్, కొండల్, సోములు, సాయిలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జయరాములు

బాల్య వివాహాలను అరికట్టాలి

మోత్కూరు : బాల్య వివాహాలను అరికట్టాలని స్కోప్ స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ కురుమేటి యాదయ్య అన్నారు. మోత్కూరు కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయం, జూనియర్ కళాశాల ఆవరణలో బుధవారం స్కోప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి చెరుకు యాదమ్మ, ఉపాధ్యాయులు రేఖ, మహేశ్వరి, శ్రీదేవి, జ్యోతి, వసుందర, అనిత, నాన్ టీచింగ్ సిబ్బంది , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి

ఆత్మకూరు(ఎం): మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని డీఆర్‌డీఏ అడిషనల్ పీడీ జంగారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని స్త్రీశక్తి భవనంలో జరిగిన వీఓఏల సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో డీపీఎం(ఫైనాన్స్) వెంకటేష్, ఏపీఎం నర్సింహ, రచ్చ పల్లవి, సీసీలు కొమురయ్య హరిబాబు పాల్గొన్నారు.

సులభ పద్ధతిలో బోధించాలి

మోటకొండూర్: విద్యార్థులకు అర్థం అయ్యే విధంగా సులభ పద్ధతిలో బోధించాలని డీఈఓ సత్యనారాయణ అన్నారు. బుధవారం మండలంలోని మాటూర్ ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. పాఠశాల తరగతి గదులు, వంటశాల, మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఎంఈఓ కేతిరెడ్డి రఘురాంరెడ్డి, ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్‌రెడ్డి, లోకేష్ కుమార్, శ్రీదేవి, వెంకటేశ్వర్ రెడ్డి, ఉన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని ఇంద్రియాల గ్రామంలో రూ.20లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను బుధవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాక మల్లేశ్‌యాదవ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు పానుగంటి లింగస్వామి, శ్రీశైలం, మాజీ సర్పంచ్ టింగిల్‌కార్ వెంకటేశం, బద్దం నర్సింహ, రాజేశ్వర్ పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతుల కేంద్రం తనిఖీ


మరమ్మతుల కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు

సాక్షి ఎఫెక్ట్..

మోత్కూరు : మండలంలో వ్యవసాయ బావులకు సంబంధించి ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవడం, వాటి మరమ్మతుల్లో జరుగుతున్న జాప్యంతో రైతులు పడుతున్న ఇబ్బందులపై 'కాలిపోతున్న ట్రాన్స్‌ఫార్లు' అనే శీర్షికనతో సాక్షి దిన పత్రికలో ఈ నెల 9న ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. బుధవారం మోత్కూరు ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతుల కేంద్రాన్ని తనిఖీ చేశారు. పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. వెంటవెంటనే ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతులు చేయాలని ఆదేశించారు. తనిఖీల్లో యాదాద్రి భువనగిరి జిల్లా ట్రాన్స్‌కో టెక్నికల్ డీఈ సుధీర్‌బాబు, ఏడీఏ గందె శ్రీనివాస్ టెక్నికల్ ఏఈ ఉమాదేవి పాల్గొన్నారు.

తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా అధ్యక్షుడిగా రంగన్న

మోటకొండూర్: మండలంలోని కాటేపల్లి గ్రామంలో బుధవారం తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా కమిటీ ఎన్నికను నిర్వహించారు. జిల్లా గౌరవ అధ్యక్షుడిగా మందుల కృష్ణ, అధ్యక్షుడిగా రాచకొండ రంగన్న, ఉపాధ్యక్షుడిగా యాట సంధ్య, ప్రధాన కార్యదర్శిగా బోనాల రమేష్, సహాయ కార్యదర్శిగా వర్షం రాములు, కోశాధికారిగా సుడి లావణ్య, సలహా దారులుగా గుండెల లింగస్వామి, తాటిపాముల శంకర్, మైసోళ్ల సురేష్ ఎన్నికయ్యారు. ఎన్నికల్లో ఉప్పల శంకరయ్య, ఎర్ర చరణ్ రాజ్, నరేందర్, కిట్టు పాల్గొన్నారు.

పోరాట స్ఫూర్తికి ప్రతీక చాకలి ఐలమ్మ

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

భువనగిరి : తెలంగాణ పోరా ట స్ఫూర్తికి ప్రతీకగా వీరవనిత చాకలి ఐలమ్మ నిలు స్తుందని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని జిల్లా కేంద్ర ఆస్పత్రి ఆవరణలో బుధవారం చాకలి ఐలమ్మ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రోగులకు పండ్లు, బ్రెడ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవైజ్ చిస్తీ, మాజీ మున్సిపల్ చైర్మన్లు పోతంశెట్టి వెంకటేశ్వర్లు, బర్రె జహంగీర్, నాయకులు చల్లగురుగుల రఘుబాబు, తంగళ్లపల్లి రవికుమార్, పోత్నక్ ప్రమోద్‌కుమార్, కూర వెంకటేశం, గుర్రాల శ్రీనివాస్ పాల్గొన్నారు. బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు అశోక్‌గౌడ్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు డీఎల్ఎన్ గౌడ్, పార్టీ జిల్లా మాజీ అధ్యక్షుడు పాశం భాస్కర్, నాయకులు రత్నపురం బలరాం, కాశినాథ్, రేణుక, అంజనేయులు, బాలకిషన్, శేఖర్ పాల్గొన్నారు. మండలంలోని బస్వాపురం, హన్మాపురం, చందుపట్ల గ్రామాల్లో రజక వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశం, జమ్మయ్య, కృష్ణ, రాఘవులు, కిష్టయ్య, శమంత, భాస్కర్ పాల్గొన్నారు.

భువనగిరిటౌన్ : పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బుధవారం చాకలి ఐలమ్మ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ మాదిగ, పోత్నక్ ప్రమోద్ కుమార్ పాల్గొన్నారు. ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ, కల్లూరి నాగమణి, కొత్త లలిత, బూడిద రాజల్ల, గంధ మల్ల రేణుక, శ్రావణి, భార్గవి, లక్ష్మి పాల్గొన్నారు. సీపీఎం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ , కల్లూరి మల్లేశం, కోమటిరెడ్డి చంద్రారెడ్డి,రాగిరు కిష్టయ్య, రామచంద్రం, ముత్యాలు, లావుడియా రాజు, అశోక్, భాస్కర్, రాంబాబు పాల్గొన్నారు .

వలిగొండ : మండలకేంద్రంలో వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్ర పటానికి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అదే విధంగా ఎంపీడీఓ కార్యాలయంలో, సీపీఎం, సీపీఐ ఆధ్వర్యంలో ఐలమ్మ వర్ధంతిని నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీఓ జలంధర్ రెడ్డి , నాయకులు వాకిటి అనంతరెడ్డి, పాశం సత్తిరెడ్డి, సత్యనారాయణ, నూతి రమేష్, కుంభం వెంకటపాపిరెడ్డి, గరిసె రవి, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

ఆలేరు: మున్సిపల్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి వర్ధంతి కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వడ్డేమాన్ నరేందర్ అజయ్, రవి,బాలమణి, తునికి దశరథ పాల్గొన్నారు.

వివిధ పార్టీల ఆధ్వర్యంలో..

ఆలేరులో పట్టణంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి వివిధ పార్టీల నాయకులు వేర్వేరుగా నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో బీజేపీ నాయకులు కామిటికారి కృష్ణ,వడ్డేమాన్‌నరేందర్,తునికి దశరథ, ఎలగల వెంకటేష్, బడుగు జాహంగీర్, రమణ, బైరి మహేందర్‌గౌడ్ , బీఆర్ఎస్ అధ్యక్షుడు పుట్ట మల్లేష్‌గౌడ్, ఆడెపు బాలస్వామి, పంతం కృష్ణ,బేతి రాములు, పత్తి వెంకటేష్, మూర్తల రమణారెడ్డి, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఇక్బాల్, వడ్డేమాన్ బాలరాజు, పౌల్, మొరిగాడి రమేష్ పాల్గొన్నారు.

కొలనుపాకలో..

ఆలేరురూరల్ : ఆలేరు మండలం కొలనుపాక లో బాపూజీ రజక సంఘం, కాంగ్రెస్ , బీఆర్ఎస్ , వామపక్షాల ఆధ్వర్యంలో బధవారం చాకలి ఐలమ్మ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు బాలమల్లేష్, భానుచందర్, సోమయ్య, అంజయ్య, రాజయ్య, సాయిలు, మాజీ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీప్రసాద్‌రెడ్డి, గంగుల శ్రీనివాస్, ఐలయ్య, ఆరే ప్రశాంత్, రాజయ్య, రఘుపతిరెడ్డి, గద్ద నాగరాజు, మహేష్, గడ్డం సిద్దులు, అశోక్, మురళి, నర్సింహులు, కిరణ్, విఠల్ పాల్గొన్నారు.


భువనగిరి : చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి


భూదాన్‌పోచంపల్లి : చాకలి ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

గుండాల : మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ ఎంపీటీసీ సునీత, ఉప్పలయ్య, కొడపర్తి భాస్కర్, సోమరాజు, శేఖర్, నాగరాజు, రమేష్, కనకయ్య, నర్సిరెడ్డి, వెంకన్న, శేఖర్, నర్సయ్య పాల్గొన్నారు.

రామన్నపేట : మండల కేంద్రంతో పాటు కక్కిరేణిలో బుధవారం చాకలి ఐలమ్మ వర్ధంతిని నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో రజకవృత్తిదారుల సంఘం జిల్లా నాయకుడు బొడ్డుపల్లి వెంకటేశం, తహసీల్దార్ లాల్‌బహదూర్‌శాస్త్రి, ఎంపీడీఓ రాములు, ఎంపీఓ రవూఫ్‌అలీ, సీనియర్ అసిస్టెంట్ కమలాకర్, నాయకులు పిట్ట రాంరెడ్డి, కన్నెబోయిన బలరాం , నడిగోటి పాండు, యాదయ్య, నడిగోటి రమేష్, బాసాని స్వామి, సతీష్, నర్సింహ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం):మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ వీరనారి చాకలి అయిలమ్మ వర్ధంతిని బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షుడు ఎలిమినేటి మురళీకృష్ణ, రాష్ట్ర నాయకులు ఎలిమినేటి బుచ్చయ్య, ప్రశాంత్, ఎలిమినేటి నాగేష్, వెలిమినేటి జహంగీర్, వెల్మకన్నె సత్యనారాయణ, రామస్వామి, రాములు పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్, కొమ్ము రాములు, బిరుదు శ్రీనివాస్, మర్రి కమల్‌నాథ్, లాధినేని సోమేశ్వర్, చిలుకమర్రి బాబుచారి, ముత్తయ్య పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో..

తహసీల్దార్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ పి.జ్యోతి డిప్యూటీ తహసిల్దార్ వెంకట్‌రెడ్డి, గిర్దవార్ సుమన్, ఎంపీఎస్‌వో కృష్ణ, సిబ్బంది బాలస్వామి, మమత తదితరులు పాల్గొన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, పట్టణ కార్యదర్శి రాచకొండ రాములమ్మ, నాయకులు కూరెళ్ల నర్సింహ్మ, షేక్ శ్రీను, కందుకూరి నర్సింహ్మ, గుండు లక్ష్మి, బాలమణి, అలివేల, నవనీత, సంధ్య, రేణుక పాల్గొన్నారు. రజక వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షులు యాకయ్య, యాకయ్య, కూసంపల్లి సోమనర్సయ్య, లక్ష్మయ్య పాల్గొన్నారు.

రాజాపేట : మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో బుధవారం చాకలి ఐలమ్మ వర్ధంతిని నిర్వహించారు. రజక సంఘం నాయకుడు సట్టు తిరుమలేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎస్ఐ అనీల్‌కుమార్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూకంటి ప్రవీణ్‌కుమార్, నాయకులు మహేందర్ గౌడ్, కేదారి, లక్ష్మణ్, జశ్వంత్, వీరేషం, బీరయ్య, నవీన్, శంకర్ పాల్గొన్నారు.


ఆలేరు : ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, సిబ్బంది


చౌటుప్పల్‌లో..

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో బుధవారం చాకలి ఐలమ్మ వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ సర్పంచ్‌లు సుర్వి నర్సింహ, ముటుకుల్లోజు దయాకరాచారి, బాతరాజు సత్యం, రజక సంఘం నాయకులు కానుగు బాలరాజు, యాదయ్య, మలిగె నర్సింహ్మ,జంగయ్య, బాలకృష్ణ, వెంకటేష్, దశరథ, వెంకటేష్, లక్ష్మయ్య, సతీష్, కృష్ణ పాల్గొన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సీపీఎం మండల, పట్టణ కార్యదర్శులు గంగదేవి సైదులు, గోశిక కరుణాకర్, దాసు, శ్రీనివాస్‌రెడ్డి, స్వామి, మల్లేష్, అంజిరెడ్డి, ధర్మయ్య, చారి పాల్గొన్నారు.

చౌటుప్పల్ రూరల్: మండలంలోని దండుమల్కాపురంలో బుధవారం చాకలి ఐలమ్మ వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్, నాయకులు ముదిగొండ వెంకటేష్, పగిళ్ల కొండయ్య, ముదిగొండ శంకరయ్య, శిగ మహేష్, పోట్లపల్లి శివకుమార్, బుచ్చయ్య, నరేష్ పాల్గొన్నారు.


భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంతో పాటు పెద్ద రావులపల్లి గ్రామంలో బుధవారం తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో కార్యక్రమంలో రజక సంఘం మండల అధ్యక్షుడు ఐతరాజు భిక్షపతి, నాయకులు చేరాల ప్రకాశ్, చేరాల నర్సింహ, అంజయ్య, లింగయ్య, శ్రీశైలం, రవీందర్, లింగాల మధువెంకటయ్య, సురేశ్, బుచ్చయ్య, లింగస్వామి, బీజేపీ మండల అధ్యక్షుడు మేకల రవీందర్, చిక్క కృష్ణ, నోముల గణేశ్, బసవయ్య, లింగయ్య, వెంకటేశం , ఉపేందర్, ప్రభాకర్, దుబ్బాక జగన్, ప్రసాదం విష్ణు, బుచ్చిరెడ్డి, భిక్షపతి, లక్ష్మయ్య పాల్గొన్నారు.


బీబీనగర్: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ వర్ధంతిని నిర్వహించారు. గూడూరు లో ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ శ్యామ్ సుందర్‌రెడ్డి, డీటీ భగత్, బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


బొమ్మలరామారం : మండల కేంద్రంలోని తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాలతో పాటు రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంఆర్ఐ వెంకట్ రెడ్డి, ఎంపీడీవో రాజా త్రివిక్రమ్, సూపరింటెండెంట్ గడ్డం జ్ఞాన ప్రకాష్ రెడ్డి, రజక సంఘం మండల అధ్యక్షుడు జూపల్లి శ్రీకాంత్, శ్రీనివాస్, భరత్, భూపాల్ పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం చాకలి ఐలమ్మ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శంకరయ్య , ఎంపీఓ ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం : సంస్థాన్ నారాయణపురం, జనగాం గ్రామాల్లో బుధవారం వీరవనిత చాకలి ఐలమ్మ వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో ఉప్పల లింగస్వామి, ఏపూరి సతీష్, రాచకొండ రమేష్‌బాబు, ఉప్పల ముత్యాలు, అమనగంటి తిరుమల్లేష్, ఐతరాజు యాదయ్య, ఇస్తరి, పాల్గొన్నారు.


భువనగిరిటౌన్: ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు


రామన్నపేట : కక్కిరేణిలో ..


మోత్కూరు : రజక సంఘం ఆధ్వర్యంలో..